పత్రికా ప్రకటన కాకినాడ తేదీ 2 ఫిబ్రవరి 20 20

కాట్రేనికోన మండలం ఉప్పూడి గ్రామంలో ఈరోజు ఆదివారం సాయంత్రం 4 .30 నిమిషములకు ongc అద్దెకు ఇచ్చిన పి ఎఫ్ హెచ్ ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీ వారు గ్యాస్ పనులు చేపడుతుండగా ఒక్కసారిగా గ్యాస్ లీకేజీ అయ్యి పెద్ద శబ్దం అవడంతో ఆ ప్రాంతంవారు భయభ్రాంతులకు గురి అయ్యారని అమలాపురం ఆర్డిఓ భవాని శంకర్ తెలిపారు .సమాచారం తెలుసుకున్న వెంటనే ప్రమాద సంఘటన వద్దకు చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. తక్షణం ఆ ప్రాంతంలో ఒక కిలోమీటర్ పరిధిలో ఉన్న ప్రజలను ఖాళీ చేయించి కాట్రేనికోన మండలం లోని చెయ్యేరు జడ్పీ హైస్కూల్ లో తాత్కాలిక పునరావాసం ఏర్పాటు చేసి అక్కడి స్థానికులు తరలించడం జరిగిందని తెలిపారు. గ్రామ జనాభా ఒక వెయ్యి 298 గానూ కొంతమంది తమ తమ బంధువులు ఇంటికి చేరుకోగానే 500 మందికి చెయ్యరు హైస్కూల్లో భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటన పట్ల మైక్ ద్వారా ప్రచారం నిర్వహించి స్థానికుల్లో అప్రమత్తం చేయడం జరిగిందన్నారు .చుట్టుపక్కల ప్రాంతం వారిని ఇళ్లల్లో గ్యాస్ స్టవ్ గాని లైట్లు గాని వెలిగించి వద్దని సూచించడం జరిగిందన్నారు. గ్యాస్ పైప్ లీకేజ్ వల్ల హైడ్రోకార్బన్ శాతం 0 ఉన్నందున ప్రమాదం జరిగే అవకాశం లేదని సంబంధిత అధికారులు తెలిపినట్లు ఆర్డిఓ తెలిపారు. జరిగిన సంఘటన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ డి మురళీధర్రెడ్డి జిల్లా ఎస్పీ సందర్శించారని తెలిపారు. ఉదయానికి పరిస్థితి అందుబాటులో ఉంటుందని ఆ సోమవారం స్కూలుకు సెలవు ప్రకటించడం జరిగిందని ఆర్డిఓ భవాని శంకర్ తెలిపారు.